Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
శనివారం, జూలై 5, 2025



## టివికె సిఎం అభ్యర్థిగా సినీ నటుడు విజయ్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు 2026లో జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో తమ పార్టీ(తమిళగ వెట్రి కళగం) ముఖ్యమంత్రి అభ్యర్థిగా టివికె వ్యవస్థాపకుడు, సినీ నటుడు విజయ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం చైన్నైలో జరిగిన పార్టీ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తమిళనాడు ఎన్నికల్లో అధికారంలో ఉన్న డిఎంకెతో లేక బిజెపితో ప్రత్యక్షంగా లేక అప్రత్యక్షంగా ఎలాంటి పొత్తుపెట్టుకోబోమని స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీలు తమకు సైద్ధాంతిక వైరి పార్టీలని పేర్కొన్నారు.

# యుద్ధం ఆపిందెవరో
# మోదీ ప్రభుత్వం చెప్పాలి

**పాక్ పీచమణిచే అవకాశాన్ని చేజేతులా కోల్పోయారు .. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజం**

**పహల్గాం ఘటనపై కేంద్రానికి దేశం యావత్తు అండగా నిలిచింది .. పార్టీలు కూడా మోదీకి మద్దతుగా గొంతు కలిపాయి**

**కీలక సమయంలో చేతులు ఎత్తేయడమే మోదీకి చేతనవుతుంది.. మోదీ మాదిరి అప్పట్లో ఇందిరా గాంధీ భయపడలేదు**


**కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగం .. ప్రజా ప్రభుత్వం పథకాలు దేశానికే రోల్‌మోడల్: సీఎం రేవంత్**

**వచ్చే ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే, గెలిచి అధిష్టానానికి బహుమతిగా ఇచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్య**

హైదరాబాద్: పాకిస్తాన్‌పై యుద్ధాన్ని ఆకస్మికంగా ఎందుకు ఆపేశారో, అసలు ఆపిందెవరో దేశ ప్రజలకు మోదీ ప్రభుత్వం చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. పహల్గాం ఘటనపై దేశం యావత్తు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని చెప్పారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు మోదీకి మద్దతు ఇస్తూ యుద్ధం చేయాలంటూ గొంతు కలిపాయని గుర్తుచేశారు. అయినా యుద్ధం కొనసాగించకుండా అర్ధాంతరంగా నిలిపివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దేశానికున్న బలగంతో వీరోచితంగా పోరాడి పాక్ పీచమణిచి పీఓకేను స్వాదీనం చేసుకునే అవకాశాన్ని చేజేతులా కోల్పోవడం అత్యంత దురదృష్టకరమంటూ ఖర్గే ధ్వజమెత్తారు. జబ్బలు చరుచుకునే మోదీ కి కీలక సమయంలో చేతులు ఎత్తేయడమే చేతనవుతుందని విమర్శించారు. దేశరక్షణ, సైనికులపై ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి గైర్హాజరు కావడం ఆయన

(మిగతా 2వ పేజీలో)





### మన ప్రజలను చంపినవాళ్లను మాత్రమే
# మనం చంపాం

**ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి పరిచయం చేశాం: రాజ్‌నాథ్‌సింగ్**

**దేశ స్వాభిమాన చిహ్నం అల్లూరి సీతారామరాజు**

**అల్లూరి 128వ జయంతి ఉత్సవాల్లో రక్షణ మంత్రి**

**అమరులందరినీ గుర్తుచేసుకోవాలి: కేంద్ర మంత్రి షెకావత్**

హైదరాబాద్: ఆపరేషన్ సిందూర్ ద్వారా ధైర్యం, ధర్మం, కర్మను ప్రపంచానికి పరిచయం చేశామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. పహల్గాంలో భారతీయులను చంపినవారినే ఆపరేషన్ సిందూర్ ద్వారా మనం చంపేశామని చెప్పారు. పహల్గాంలాంటి ఘటనలు మరోసారి జరిగితే సకాలంలో సరైన సమాధానం చెబుతామని హెచ్చరించారు. శుక్రవారం శిల్పకళావేదికలో స్వాతంత్ర్య పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అల్లూరి సీతారామరాజు తెలుగు ప్రజలతోపాటు మొత్తం భారతదేశ స్వాభిమానానికి చిహ్నంగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అల్లూరి పోరాట యోధుడే కాదని, ప్రజల కోసం అన్నీ కోల్పోయిన గొప్ప నాయకుడన్నారు. దశాబ్దాలపాటు సాగిన పోరాటాలకు సీతారామరాజు బాటలు వేశారని అన్నారు. ఆదివాసీలను సాధారణ


(మిగతా 2వ పేజీలో)

## వలస కార్మికులు మనుషులు కారా..?:కెటిఆర్



## నిర్మాత అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి





## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పురస్కారం



## కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయపాత్ర

**గ్యారంటీల అమలులో విఫలం .. బిసిలకు తీవ్ర అన్యాయం**

**ఎస్‌సి, ఎస్‌టిలకు సంకెళ్లు.. భీం పేరుతో డ్రామా**

**బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆగ్రహం**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ తెచ్చుకుంది కడుక్కు తాగేందుకు కాదు

**ఆస్పత్రిలో పార్టీ నేతలతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

**నాసిరకం పాలనతో రాష్ట్రానికి తీరని అన్యాయం**

**సాగునీటి రంగంపై పాలకులకు తోక తెలియదు... మూతి తెలియదు**

**నేనే ప్రెస్‌మీట్ పెట్టి బనకచర్ల సహా అన్ని విషయాలు వివరిస్తా**





## నెలాఖరులోగా పదవుల భర్తీ

హైదరాబాద్ : నెలాఖరులోగా రాష్ట్ర, జిల్లా స్థాయి నామినెటెడ్ పదవులన్నీ భర్తీ చేయాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆదేశించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లను కైవసం చేసుకునేలా ప్రతి ఒ క్కరూ కష్టపడి పని చేయాలని మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు డు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశానికి ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్,

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
శనివారం, జూలై 5, 2025

## మన ప్రజలను చంపినవాళ్లను మాత్రమే మనం చంపాం

జనజీవనంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. వారి అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టామని, 50 వేలకుపైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నక్సల్స్ ఆధీనంలోని ప్రాంతాల్లో ఇప్పుడు వేగంగా అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ఆదివాసీలను పీడిస్తున్న నక్సలిజాన్ని తుడిచిపెట్టేస్తామని ప్రకటించారు. 'అల్లూరి కలను మేం నిజం చేయబోతున్నాం. రెన్యూవబుల్ ఎనర్జీ, వెదురు పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో 8 వేల సెల్ టవర్లు ప్రారంభిస్తాం. దానివల్ల టీవీ, ల్యాప్‌ట్యాప్, మొబైల్స్ వినియోగం పెరుగుతుంది'అని వివరించారు. అంతకు ముందు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ.. అల్లూరి జయంతి ఉత్సవాల్లో పాల్గొంటే హృదయం ఉప్పొంగుతోందని అన్నారు. క్షత్రియుడు ధైర్య సాహసాలతో తన మాతృభూమిని రక్షించుకోవడానికి ఎల్లప్పుడూ పోరాటానికి సిద్ధంగా ఉంటాడని పేర్కొన్నారు. మాతృభూమి కోసం ప్రాణ త్యాగం చేసిన యోధులందరినీ మనం గుర్తుంచుకోవాలని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అనేకమంది గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్ర పుటల్లో స్థానం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. అల్లూరి చరిత్ర తెలుసుకున్న ప్రధాని నరేంద్రమోదీ.. ఆ యోధుడి 125వ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆదేశించినట్లు చెప్పారు.



## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పురస్కారం

భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడ్ టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు

## వలస కార్మికులు మనుషులు కారా..?:కెటిఆర్

పాశమైలారం పేలుడు ఘటనలో భయంకర పేలుడు జరిగి యాభై మందికి పైగా చనిపోతే రేవంత్ రెడ్డి మాత్రం సంఘటన స్థలానికి వెళ్లి ఫోటో షూట్ చేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆక్షేపించారు. సిగాచీ ఫ్యాక్టరీ పేలుడులో చనిపోయినవారి పట్ల రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అమానవీయం–, మృతదేహాలను కార్డ్ బోర్డ్ పెట్టెల్లో తరలిస్తున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. తమ వారి సమాచారం కోసం కుటుంబ సభ్యులు పోలీసుల కాళ్లపై పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ఘటనా స్థలంలో ఎంతమంది ఉన్నారన్న దానిపై కచ్చితమైన సమాచారం అందుబాటులో లేదని విమర్శించారు. కొవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు వలస కార్మికులను వదిలేసినప్పుడు.. చాలా మంది హృదయాల్లో ప్రతిధ్వనించింది కెసిఆర్ పేరు మాత్రమేనని గుర్తు చేశారు. వలస కార్మికులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు, సమాన వాటాదారులు అని కెసిఆర్ చెప్పారని అన్నారు. వారికి ఉచితంగా రేషన్, సొంత ప్రాంతానికి రవాణా, వైద్య సదుపాయాలు కల్పించి గౌరవం, ఆశ కల్పించారని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బిసి ఘటనలో పరిహారం అందక 8 బాధిత కుటుంబాలు ఇంకా వేచి చూస్తున్నాయన్నారు. వలస కార్మికులు మనుషులు కారా..? చనిపోయిన వారికి కనీస గౌరవం ఇవ్వలేరా..? కెటిఆర్ ప్రశ్నించారు.

## నిర్మాత అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి

ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను శుక్రవారం ఇడి అధికారులు విచారించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ కుంభకోణం కేసుకు సంబంధించి విచారణకు రావాలని అధికారులు కోరడంతో శుక్రవారం అల్లు అరవింద్ ఇడి విచారణకు హాజరయ్యారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ స్కామ్‌లో అధికారులు సుమారు అల్లు అరవింద్‌ను మూడు గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో 2018,19 సంవత్సరాల మధ్యకాలంలో రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రుణం తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రుణ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి ఉపయోగించినట్లు ఇడి గుర్తించింది. ఇందులో మనీ లాండరింగ్ కోణం ఉందని భావించి ఇడి విచారణ చేపట్టింది. ఈ విచారణలో రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థలకు, అల్లు అరవింద్‌కు చెందిన సంస్థలకు మధ్య కొన్ని అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఇడి అధికారులు గుర్తించారు. అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు మరోసారి విచారణకు హాజరు కావాలని అల్లు అరవింద్‌కు ఆదేశాలు జారీ చేశారు. కాగా, 2024 సంవత్సరంలో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఇడి సోదాలు నిర్వహించి రూ. 1.45 కోట్లను సీజ్ చేసింది. నింధితులు రూ. 101.48 కోట్ల రుణాలకు సంబంధించిన నిధులు మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు నేపథ్యంలో ఇడి దర్యాప్తు కొనసాగిస్తోంది. ప్రధానంగా బ్యాంకు యాజమాన్యం ఆర్‌బిఐ నింబధనలు ఉల్లంఘించి రూ. 100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఇడి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో అల్లు అరవింద్‌ను ఇడి అధికారులు విచారించడం సినీ వర్గాలో చర్చనీయాంశంగా మారింది.

# యుద్ధం ఆపిందెవరో మోదీ ప్రభుత్వం చెప్పాలి

దేశభక్తికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

**మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదు?**

'గంభీరంగా కనిపిస్తున్నట్లు నటించే మోదీ నిజానికి అత్యంత భయస్తుడు. ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ స్వదేశంలో అగ్నిగుండంగా మారిన మణిపూర్‌కు మాత్రం వెళ్లలేదు. మణిపూర్ భారత్‌కు అత్యంత కీలకమైన ప్రదేశం. అక్కడ జరుగుతున్న ఆందోళనలను పరిశీలించేందుకు నేను, రాహుల్‌గాంధీ వెళ్లాం. బాధితులను పరామర్శించాం. మరి మోదీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదు? వారు దేశ పౌరులు కాదా? దేశ ప్రజలను పట్టించుకోకుండా ప్రపంచ దేశాలు తిరుగుతూ దేశ ప్రజలను మోదీ రోడ్లపై వదిలేశారు. మోదీ మాదిరి అప్పట్లో ఇందిరాగాంధీ భయపడలేదు. బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని చెప్పి చేసి చూపించారు..' అని ఖర్గే చెప్పారు.

**కాంగ్రెస్ సర్కారు వచ్చాకే అందరికీ అభివృద్ధి ఫలాలు**

'కార్యకర్తల కృషితోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆత్మ. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని చేసిన ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సమయంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అర్థమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. కీలక రంగాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, రైతుభరోసా, రుణమాఫీ లాంటి ఎన్నో పథకాలు అమల్లోకి వచ్చాయి. ఇవన్నీ ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి.

**రాజ్యాంగం నుంచి లౌకిక పదాన్ని తొలగించలేరు..**

హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ సంస్థలు దాదాపు 50కి పైగా కాంగ్రెస్ పాలనలో ఏర్పడ్డాయి. మరి మోదీ ప్రభుత్వం హైదరాబాద్‌కు ఏమిచ్చిందో చెప్పాలి. నల్లధనం తెచ్చి ప్రతి వ్యక్తికి రూ.15 లక్షలు ఇస్తానన్న మోదీ ఆ తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలో లేదని బీజేపీ చెప్తోంది. కానీ రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసేయలేరు. సెక్యులర్ అనే పదంతో ఇబ్బందిగా ఉంటే బీజేపీ పార్టీ ప్రణాళిక నుంచి ఆ పదం తొలగించి చూపించాలి..' అని ఖర్గే సవాల్ చేశారు.

**కాంగ్రెస్‌కు కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లు: సీఎం**

'తెలంగాణలో అధికార మదంతో తమకు తిరుగులేదనే అహంకారంతో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ కార్యకర్తలకే దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లు. కార్యకర్తల కృషితో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం..ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పటికీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం ఏర్పాటైన 18 నెలల్లోనే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. ఈ పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయి. తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శంగా మారుతోంది. ఈ పథకాలను కేంద్ర ప్రభుత్వం సైతం అమలు చేయాల్సిన పరిస్థితి వస్తోంది..' అని సీఎం రేవంత్ చెప్పారు.

**ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి**

'అద్భుతమైన పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నప్పటికీ వాటిని ప్రచారం



చేసుకోవడంలో విఫలమవుతున్నాం. ప్రతి శాఖలో ఒక సంక్షేమ పథకం ఉంది. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉంది. ప్రజా ప్రభుత్వం ప్రతి హామీ అమలు చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కుల సర్వే హామీ ఇచ్చి అమలు చేసి చూపించాం. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దానిని జనగణనలో చేర్చింది. మహిళా సంఘాలకు ఆర్టీసీలో బస్సులు అద్దెకు ఇప్పించి లాభాలు గడించేలా ప్రోత్సహిస్తున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్‌బంక్‌లు ఏర్పాటు చేయిస్తూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. కోటిమంది మహిళలను ఎస్‌హెచ్‌జీల్లో చేర్పించి కోటీశ్వరులుగా చేసే బాధ్యత ప్రభుత్వానిదే.

**మోదీ, కిషన్‌రెడ్డి, కేసీఆర్ చర్చకు రావాలి**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. 18 నెలల్లో రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. వంద నియోజకవర్గాల్లో రూ.20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను స్థాపించాం. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలి. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి. ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదంటూ కొందరు వెకిలిగా వ్యాఖ్యానించారు. కానీ 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించాం. ఈ అంశంపై మోదీ, కిషన్‌రెడ్డి, కేసీఆర్ చర్చకు రావాలి. రైతులకు ఎవరు మేలు చేశారో అసెంబ్లీ సాక్షిగా చర్చిద్దాం..' అని ముఖ్యమంత్రి సవాల్ చేశారు.

**కార్యకర్తల ఎన్నికలొస్తున్నాయి..**

'రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనతో అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ, 15 పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి అధిష్టానానికి బహుమతి ఇచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. స్టేజీమీద ఉన్న నాయకుల ఎన్నికలు అయ్యాయి. ఇప్పుడు కార్యకర్తల ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించే బాధ్యత కార్యకర్తలపైనే ఉంది. కార్యకర్తల గెలుపు కోసం పూర్తి సహకారం అందిస్తాం. టిక్కెట్ల కోసం ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదు. బీఫామే ఇంటికి వస్తుంది..' అని సీఎం అన్నారు. కాగా బహిరంగ సభ అనంతరం ఖర్గే బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు.

## కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయపాత్ర

శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీలు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కుల గణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటా లో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఈ సభ నిర్వహించేది సామాజిక న్యాయం కోసం కాదు, సామాజిక న్యాయానికి తూట్లు పొడవడానికేనని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయని విషయాన్ని మరిచినట్టుగా మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చారని అన్నారు. కానీ ప్రజల మనసులో ఉన్న అసలైన ప్రశ్న ఒక్కటే ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకుని సభ నిర్వహించిందని ప్రశ్నించారు.

**అది సామాజిక అన్యాయ భేరి: బండి**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరా బాద్ ఎల్బీ స్టేడియంలో శు క్రవారం నిర్వహిం చిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమర భేరి సభపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఛలోక్తులు విసిరారు. ఈ సభ పేరును 'సామాజిక న్యాయ భేరి' అని కాకుండా 'సామాజిక అన్యాయ భేరి' అని పెట్టుకుంటే సరిగ్గా సరిపోయేది అని ఆయ న ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

**బీసీలకు కాంగ్రెస్ ఎన్ని సీట్లు ఇచ్చిందో చెప్పాలి: ఎమ్మెల్యే పాయల్**

బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని పదవులు ఇచ్చిం దో బహిరంగంగా చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ బీసీలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం ఎన్నటికీ చేయలేదని ఆయన విమర్శించారు.

## తెలంగాణ తెచ్చుకుంది కడుక్కు తాగేందుకు కాదు

**ఆస్పత్రిలో పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

హైదరాబాద్: 'సుదీర్ఘ కాలం కొట్లాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది కడుక్కుని తాగేందుకు, కరిగించుకుని తినేందుకు కాదు. రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం వెనుక ఉన్న గాఢతను అర్థం చేసుకునే తెలివితేటలు ప్రస్తుత పాలకులకు లేవు. రొడ్డకొట్టుడు ఉపన్యాసాలతో, నాసిరకం పాలనతో రాష్ట్రానికి తీరని నష్టం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి రంగంలో తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి ఎంత చెప్పినా తక్కువే. నీళ్ల కోసమే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం పుట్టిందనే విషయం అందరికీ తెలుసు. కానీ ప్రస్తుత పాలకులకు సాగునీటి రంగంపై అవగాహన లేకపోవడంతో జరుగుతున్న నష్టంపై ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ఒకటి రెండు రోజుల్లో నేను స్వయంగా ప్రెస్‌మీట్ పెట్టి అన్ని విషయాలు ప్రజలకు వివరిస్తా'అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తన పార్టీ నేతలతో అన్నారు. వైద్య పరీక్షల కోసం సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చేరిన కేసీఆర్‌ను పలువురు పార్టీ నేతలు శుక్రవారం పరామర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లతో కేసీఆర్ ఇష్టాగోష్టి నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రైతులకు యూరియా ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు తదితర ప్రజా సమస్యలు, వర్తమాన అంశాలపై మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ సాగు నీటి రంగంపై ప్రస్తుత పాలకులకు కనీస అవగాహన లేదు. వారికి తోక తెలియదు.. మూతి తెలియదు. బనకచర్ల లింక్ ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టంపై నేనే స్వయంగా ఆదివారం (సూచనప్రాయంగా) మీడియాతో మాట్లాడతా. నా ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేడు సాయంత్రం డిశ్చార్జి అయిన తర్వాత నందినగర్ నివాసంలోనే ఉంటా'అని కేసీఆర్ తెలిపారు. నేతలతో ఇష్టాగోష్టి తర్వాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావుతో కేసీఆర్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. జాతీయ, రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలు, పార్టీ అంతర్గత అంశాలపై చర్చించినట్లు తెలిసింది. బనకచర్లపై తన ప్రెస్‌మీట్ తర్వాత పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యాచరణపై కేసీఆర్ దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, చిరుమర్తి లింగయ్య, శంకర్‌నాయక్, పార్టీ నేతలు వాసుదేవరెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాకేశ్, నాగేశ్, సతీశ్‌రెడ్డి తదితరులు ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు.

# నెలాఖరులోగా పదవుల భర్తీ

డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి చీఫ్ ఖర్గే ప్రసంగిస్తూ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీకి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. నామినేటెడ్ పోస్టులన్నింటినీ భర్తీ చేసినట్లయితే వారు మరింత ఉత్సాహంగా పని చేస్తారని ఆయన తెలిపారు. పదవులు అందరికీ ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి ఈ దఫా పదవి రాని వారు అసంతృప్తి చెందవద్దని, వారి సేవలను పార్టీ మరో రకంగా వినియోగించుకుంటుందని ఖర్గే తెలిపారు.

**స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి..**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని, మెజారిటీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. పార్టీలో పాత, కొత్త అనే తారతమ్యం లేకుండా నాయకులు, కార్యకర్తలు కలిసి మెలసి పని చేస్తేనే విజయం సాధిస్తామన్నారు. గత ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆయన ముఖ్యమంత్రి వైపు చూస్తూ అన్నారు. పార్టీలో గ్రూపులు కడితే తాము భయపడబోమని ఆయన హెచ్చరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఖర్గే కోరారు.

**రేవంత్‌పై ప్రశంసల జల్లు..**

ఇదిలాఉండగా ఖర్గే తన ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. 'మీ ముఖ్యమంత్రి బాగా పని చేస్తున్నారు, పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డి పని తీరు పట్ల సంతోషంగా ఉంది..' అని ఆయన వ్యాఖ్యానించడంతో సభికులు కరతాళధ్వనులు చేశారు.

ప్రభుత్వం చేపట్టిన, చేపడతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని అభివృద్ధి పథకాలు అమలులో లేవన్నారు. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, ప్రతి ఇంటికి ఏదో రకమైన లబ్ధి చేకూరుతున్నది కాబట్టి వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు గుర్తు చేయాలని పార్టీ శ్రేణులకు ఖర్గే సూచించారు.

**మంత్రులదే ఆలస్యం : రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో తన వైపు నుంచి జాప్యం లేదన్నారు. తాను రెండు, మూడు నెలలుగా అర్హులైన వారి జాబితాలు ఇవ్వాల్సిందిగా జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రులను కోరుతూనే ఉన్నానని చెప్పారు. జాబితాలు ఇవ్వడంలో ఎందుకు జాప్యం జరుగుతున్నదో తనకు అర్థం కావడం లేదన్నారు. మంత్రులు, ఇన్‌ఛార్జీ మంత్రులు జాబితా ఇవ్వగానే వాటన్నింటినీ క్లియర్ చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

**సామాజిక న్యాయం : మహేష్ కుమార్**

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రసంగిస్తూ సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంతోనే సాధ్యమని అన్నారు. పిసిసి నూతన కార్యవర్గంలో నియమితులైన వారికి పార్టీ చక్కని అవకాశం కల్పించింది కాబట్టి ఆ పదవి ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారికి సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్, ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఏపి కాంగ్రెస్ నాయకుడు గిడుగు రుద్రరాజు తదితరులు ప్రసంగించారు.




# గరిడేపల్లి మండల పరిధిలో రెండు కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు

## వారి వద్ద నుండి 2 ఫోన్లు, ఓ బైకు స్వాధీనం చేసుకున్న పోలీసులు

హుజూర్ నగర్ జులై 04 (వాయిస్ టుడే) : కోదాడ డీఎస్పీ శ్రీదర్ రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం రాయినిగూడెం శివారు డంపింగ్ యార్డ్ దగ్గర గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ది 04-07- 2025 శుక్రవారం నాడు ఉదయం 7 , ఏడు గంటల సమయంలో గరిడేపల్లి ఎస్ ఐ చలి కంటి నరేష్ తన సిబ్బందితో వెళ్లి గంజాయి విక్రయిస్తున్న గణపారపు శ్రీకాంత్, 22సం,, తండ్రి వీరస్వామి, బేతవోలు గ్రామం , బొల్లా బాలకృష్ణ 20సం, తండ్రి కోటేశ్వరరావు, హుజూర్ నగర్, షేక్ నజీర్ 22సం, తండ్రి జాన్ సైదా , కొప్పుల శ్రీకాంత్ 23సం, తండ్రి ఉప్పలయ్య గంజాయి విక్రయిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2 కేజీల 30 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకొని వారి మీద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచటం జరిగిందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా ఎవరైనా గంజాయి విక్రయించిన త్రాగిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆయన వెంట హుజూర్ నగర్ , సీఐ జి శరమందరాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కొణిజేటి రోశయ్య సేవలు స్ఫూర్తిదాయకం

## :::మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-04 వాయిస్ టుడే: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు స్ఫూర్తిదాయకమని, మున్సిపల్ కమిషనర్ రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా కొణిజేటి రోశయ్య తొంభై వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరు పొందారని, ఆయన అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. సుదీర్ఘకాలం ఆర్థిక శాఖ మంత్రిగా శాఖకు వన్నె తెచ్చి గవర్నర్ గా సేవలందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అజాతశత్రువు అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్,ఏఈ రాజ్ కుమార్, వార్డ్ ఆఫీసర్ల తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కేజి వీల్స్ ట్రాక్టర్లతో రోడ్ల పై తిరిగితే జరిమానాలతో పాటు కేసులు నమోదు

## ::: సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-04 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణం తో పాటు గ్రామాలలో రోడ్లపై కేజి వీల్స్ ట్రాక్టర్లు తిరిగితే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన భూత గడ్డ చంద్రయ్య తన కేజీవీల్ ట్రాక్టర్ తో రోడ్డుపై వెళుతుండగా అదుపులోకి తీసుకున్నామని అదుపులో తీసుకున్న కేజీ వీల్ ట్రాక్టర్ ను తాహసిల్దార్ బషీరుద్దీన్ కార్యాలయానికి తరలించడంతో తహసిల్దార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటిసారి తప్పుగా ఐదు వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు..రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడకం నిషేధించడం జరిగిందనీ కేజ్ వీల్స్ ట్రాక్టర్ యజమాని చంద్రయ్యకు సూచించారు.కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై తిరగడం ద్వారా రోడ్లు శాశ్వతంగా చెడిపోతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని వివరించారు.గ్రామాలలో రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ లు తిరుగుతూ కనబడితే మొదటిసారి ఐదు వేల రూపాయలు, రెండవసారి పది రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి ఇరవై వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కేజీ వీల్ ట్రాక్టర్ ను సీజ్ చేస్తామని తెలిపారు..



# తపస్ ఆధ్వర్యంలో కుల గణన సర్వే డ్యూటీ సర్టిఫికెట్స్ కోసం అభ్యర్థన

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జులై 4 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ ఆర్థిక కుల గణన సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధించిన డ్యూటీ సర్టిఫికెట్లను అందించగలరని,మెటుపల్లి రూరల్ ఇన్చార్జిగా ఉన్నటువంటి మెటుపల్లి ఎంపీడీవో కి రిప్రజెంటేషన్ చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నారపు నరసింహ చారి,ప్రధాన కార్యదర్శి చిటికేసి మహేష్ కుమార్,జిల్లా కార్యదర్శులు సొప్పరి శ్రీనివాస్,మేకల మనోజ్,శ్రీరామ్ ప్రవీణ్, మండల భాద్యులు గోనెల ప్రసాద్,జక్క కార్తీక్ పాల్గొన్నారు...

# వార్షిక తనిఖీల్లో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.. గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జులై 4 : ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను,వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని,గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం,వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా



ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రాములు,మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్,ఎస్.ఐ లు శ్రీకాంత్,రాజు, నవీన్ రాజు నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సభకు తరలి వెళ్ళిన నిజాంబాద్ రూరల్ కాంగ్రెస్ శ్రేణులు

నిజామాబాద్ రూరల్, జులై 4: జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి నిజాంబాద్ రూరల్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే హాజరవుతున్న సందర్భంగా నిజాంబాద్ రూరల్ నియోజవర్గం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండలం నుండి సుమారు 2000 మంది సభకు వెళ్ళినారు. సభకు వెళ్ళిన వారిలో వివిధ మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్ స్థాయి సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, భారీ సంఖ్య లో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు వెళ్ళినారు.



# దొడ్డి కొమరయ్య వర్ధంతి.

సూర్యాపేట, జూలై 4(వాయిస్ టుడే ప్రతినిధి ) : దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలని బి సి సంక్షేమ అధికారి శ్రీనివాసనాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమ అధికారి శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య త్యాగానికి వెల కట్ట లేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టి జీ ఎన్ జీ ఓ ఎస్ సెక్రటరీ దున్న శ్యామ్, సంఘ నాయకులు,అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# నవాబుపేట్‌లో స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జులై 4 : (జడ్చర్ల )నవాబుపేట్ హిందూ మత ఆధ్యాత్మిక రాయబారి"కర్మయోగి"స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి,నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ,నాయకులు వైభవ్ రఘు,గణేష్ చారి,పోమాల రాములు,శ్రీశైలం,నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జులై 4 : జగిత్యాల్ జిల్లా మెటుపల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 79.వర్ధంతి సందర్భంగా పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్,ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్. తులా ఉమా రాజేందర్ కురుమ సంఘ పట్టణ అధ్యక్షులు కోట రమేష్,కురుమ సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా వర్ధంతి జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని అలా అయితే పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని అలాగే ట్యాంక్ బండ్ ఆయన విగ్రహము ఏర్పాటు చేయాలని తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే దొడ్డు కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని ఈరోజు ఆయన వర్ధంతి ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కురుమ సంఘ తరపున చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ అధ్యక్షులు కోట రమేష్,సంఘఅధ్యక్షులు కోట నడిపి సాయన్న,కోరేగంగాధర్,కోట మహేష్కోట సురేష్,మల్లేష్,కోరే రమేష్,నాయకులు జెట్టి లింగం.ఎర్రోళ్ల హనుమాన్లు. ఇల్లెందుల శ్రీనివాస్ మగ్గిడి వెంకట నరసయ్య.యమ రాజయ్య. కుతుబుద్దీన్,కోట శ్రీనివాస్,కోరే రమేష్ ,కోట చిన్న నర్సింలు,కోట శివయ్య కోట కుమార్,గడ్డం చిన్న మల్లేష్,ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు .



# ప్రతి మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు

హుజూర్ నగర్ జులై 04 (వాయిస్ టుడే ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని 7,వ వార్డు బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడిగా వేముల నాగేంద్రబాబు, 21 వ వార్డు యూత్ అధ్యక్షుడిగా నిమ్మన గోటి శివకుమార్, మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడిగా తెల్ల మేకల నరేష్ యాదవ్. ల ను నియమిస్తూ పట్టణంలోని బీసీ భవన్ లో శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 56% ఉన్న బీసీలకు సరైన న్యాయం అందడం లేదని, బీసీ గురుకుల లో సీటు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. విద్యార్థులు ఎక్కువ ఉండి సీట్లు తక్కువగా ఉండటం వల్ల బీసీ విద్యార్థులు చాలామంది సరైన విద్య అందక నష్టపోతున్నారన్నారు. విద్యా ఉద్యోగ సామాజిక రంగాలలో బీసీలకు జరుగుతున్న నష్టాన్ని గ్రామీణ స్థాయి నుండి వివరిస్తూ చైతన్యపరిచే కార్యక్రమంలో బీసీ నాయకత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, లక్కవరం, మర్రిగూడెం, బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు ఓరుగంటి మదు గౌడ్, కడియాల అశోక్, యరగాని గురుస్వామి, పట్టణ వార్డు అధ్యక్షులు, కర్నే కృష్ణ,చిలక రాజు సైదులు,శెట్టి శ్రీనివాస్, కొట్టు శేఖర్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, బండి నాగేశ్వరరావు, గనిపి శెట్టి సత్యనారాయణ, మేకల సైదయ్య, ముత్యం నాగరాజు, జక్కుల వెంకటేశ్వర్లు, రావినూతల ఇందిరమ్మ, ఆలేటి నవ్య, ముత్యం లక్ష్మి, కర్లకుంట లలిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 500 బోనస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు..???



తెలంగాణ మహబూబ్నగర్ జిల్లా జులై 4 (జడ్చర్ల )రాజాపూర్ మండల్ , కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్వింటాల్కు 500 బోనస్ ప్రకటించిన రాష్ట ప్రభుత్వం ఈ ఏడాది వడ్లు కొనుగోలు చేసి గత కొన్ని రోజులు గడుస్తున్న రైతులు 500 బోనస్ రావడం లేదని యావత్ తెలంగాణ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు 500 బోనస్ వస్తుందా రాదా అని చర్చించుకుంటున్నారు దీనిపైన ప్రభుత్వం మాటలకే పరిమితమా రాజపూర్ మండల్ ముదిరెడ్డిపల్లి గ్రామవాసి కోస్గి వెంకటయ్య సామాజిం కార్యకర్త ఆగ్రహం వ్యక్తం చేశారు

**డీఎస్ఓ వివరణ**

మహబూబ్నగర్ జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ వివరణ కోరగా త్వరలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు అమలు కాలేదు త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని తెలిపారు.



## ఖర్గే బహిరంగ సభకు భారీగా తరలిన గూడెం కాంగ్రెస్ శ్రేణులు

### ::: సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 4 : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జై బాబు – జై భీమ్ – జై సంవిధాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ జాతీ య అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసాహాయం రఘురామ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ, మండల, బ్లాక్, జిల్లా శాఖల అధ్యక్షుల సమ్మేళనాన్ని జయప్రదం చేసేందుకు భద్రాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, జెవిఎస్ చౌదరి తదితర ముఖ్య నాయకుల నేతృత్వంలో ప్రత్యేక కార్యా చరణ చేశారు. నేడు నిర్వహించనున్న ఈ సమావేశానికి కొత్తగూడెం నియోజకవర్గం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన పార్టీ శ్రేణులతో ఓల్డ్ డిపో నుండి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన నాయకులు అక్కడి నుండి బస్సులతో పాటు పలు వాహనాలలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రైల్వే, టెలికాం, రవాణా శాఖ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బాదర్ల జోషి, బోదాసు కనకరాజు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు బాలిశెట్టి సుందర్ రాజు, తలుగు అనిల్, బాలపసి, ఓబీసీ జయప్రకాశ్, నాయకులు భాగం మోహన్ రావు, పైడా రాజేంద్ర ప్రసాద్, మడుపల్లి శ్రీనివాస్, చుంచుపల్లి మండలం మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, కట్టా నర్సింహారావు, బాలపాసి,, హరి, లక్ష్మణ్ లక్ష్మణ్, గొల్ల శ్రీను, రహమాన్, లక్ష్మిదేవిపల్లి నాయకులు పూనెం శ్రీనివాస్, శేఖర్, కొంపెల్లి వీరయ్య దయ్యాల సమయ్య, రూప్లా, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రధాన కార్యాలయము నందు స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 4 : సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ శుక్రవారం న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తమిళనాడు %ఁ% కర్నాటక మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. జీఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఁ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి ముఖ్య అతిది జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూలమాలతో పూలతో ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సంధర్భముగా జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తమిళనాడు %ఁ% కర్నాటక మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువ కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆయన రాష్ట్ర బడ్జెట్ను 16 సార్లు ప్రవేశపెట్టిన ఘనత సాధించారని, కఠినమైన ఆర్థిక నిర్వహణ సూత్రాలకు కట్టుబడి ఉండటం ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా సమీకరించడం వినియోగించడంలో రోశయ్య ప్రసిద్ధి చెందారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందటంలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఆయన తన రాజకీయ జీవితం లో ఎటువంటి వివాదాలు లేకుండా అజాత శత్రువుగా పేరుపొందారని, ఆర్థిక శాఖా మంత్రిగా, ముఖ్య మంత్రిగా నే కాకుండా తమిళనాడు కర్నాటక రాష్ట్రాలకు గవర్నర్ గా కూడా పనిచేశారని, తెలుపుతూ దేశానికి, రాష్ట్రానికి ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ తో పాటు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్.మహేష్ కుమార్, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జీఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఁ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జీఎం(స్టోర్స్) పి.ఎలిషా, జీఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, డిజీఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన దొడ్డి కొమరయ్య అమరత్వం

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 4 : వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరత్వం పొందిన దొడ్డి కొమరయ్య సాయుధ పోరాటానికి ఊపిరిలిచ్చాడని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో వీర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా కొమురయ్య చిత్రపటానికి కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నూనూగు మీసాల యుక్తవయసులోనే తన ఉడుకు నెత్తురుతో నేల తల్లికి రక్త తిలకం దిద్ది, పోరు శంఖం ఊదిన ధీరుడు దొడ్డి కొమురయ్య అన్నారు.అణిచివేతలే తిరుగుబాటుకు పురుడు పోస్తాయనేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక నిదర్శనమైతే, సామాన్యులు త్యాగాలతో అసామాన్యులుగా చరిత్రలో నిలిచిపోతారనేందుకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేత, అరాచకాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాట తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం, దోపిడి, అణచివేతలపై నిస్వార్థంగా, ధైర్యంగా పోరాడేందుకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. మట్టి మనుషుల చేత బందూకులు పట్టించి నైజాం నవాబు ని గడగడలాడించిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా నేడు ఏ పాలక ప్రభుత్వం అయినా భూ సమస్యను ప్రధాన ఏజెండాగా ముందుకు తీసుకొస్తున్నారని ఇది పోరాట ఫలితమేనని అన్నారు. నేటికీ భూమి లేని పేదలు ఉన్నారని ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న ప్రజలు ఉన్నారని మీరందరి తరపున భూమి దక్కేంతవరకు వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాటం చేయడమే దొడ్డి కొమరైకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు సందకూరు లక్ష్మి డి వెంకటేశ్వర్లు రామ్ చరణ్ బాలకృష్ణ రాములు రఘు నాగమణి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

### జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పుల రమేష్



సూర్యాపేట: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పుల రమేష్ అన్నారు. శుక్రవారం జి ఎం పి ఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో జూలై 4 అతి ముఖ్యమైన రోజు అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరత్వానికి 79 ఏళ్లు నిండుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తి నేటికీ రగులుతానే ఉందన్నారు. 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 10లక్షల ఎకరాల భూమి పంచి తెలంగాణ పల్లెల నుండి దొరలను నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర కమ్యూనిస్టులదనీ సాయుధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాలకు పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడి 4,000 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి దున్నేవాడికే భూమి, ప్రజలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందని అలాంటి త్యాగాల చరిత్రను ఇప్పుడున్న బిజెపి నాయకులు తెలంగాణ పోరాటం ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య గొడవగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాట వరసత్వాన్ని అపహస్యం చేస్తున్నారని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో పేదలకు కార్మికులకు ఒరిగిందేమీ లేదని ప్రజలకు మేలు చేయకపోగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజలను కార్మికులను గంపగుత్తాగా బానిసలుగా చేసే కుట్ర చేస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి విద్యా వైద్యం ఉద్యోగం ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని అన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ, జి ఎం పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వీరబోయిన రవి, కెవిపిఎస్ సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంచు గట్ల శ్రీనివాస్, నాయకులు వీరయ్య, మల్లయ్య, వెంకటమ్మ, పుల్లయ్య, నరసయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 4 : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య, లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరద ముంపు బాధిత ప్రాంతాల పరిశీలన

### వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

ముదిగొండ మండలం జూలై 4 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని మున్నేరు ముంపు ప్రాంతాలైన పండ్రేగుపల్లి గ్రామంలో వరద పరిస్థితిని కరకట్ట నుంచి పరిశీలించారు అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య పనులు ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం, వీధులను శుభ్రపరచి బ్లీచింగ్ వేయడం, మురుగు కాలువల్లో పూడిక తీత, చెత్త కుప్పల తొలగింపు ప్రక్రియను శరవేగంగా చేయాలని వీలైనంత త్వరగా పారిశుధ్య సంబంధిత పనులు పూర్తి చేయాలని గ్రామ పంచాయితీ సెక్రటరీకి వివరించారు సీజనల్ వ్యాధుల నివారణ చర్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా రెవెన్యూ, పోలీస్, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తున్నామని ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సునీతా తెలిపారు వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్ ఉన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే తొర్రూర్ జులై 4 : ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు మండలంలోని చీకటయపాలెంలో యూత్ నాయకులు ఉడత లింగేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి దయాకర్ రావుకు బిఆర్ఎస్ శ్రేణులు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం దయన్న అభిమానులు శ్రేయోభిలాషులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్యాహ్నం మహా అన్నదాన కార్య క్రమం లో అందరూ పాల్గొని విజయవంతం చేశారు. టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తండా కిష్టయ్య, మాజీ ఎంపీపీ గంపల శంకరయ్య, సీనియర్ నాయకులు బూర్గుల వెంకన్న, తండా రామస్వామి, పల్లె రామ్మూర్తి, బూర్గుల రమేష్ ,బోలగాని మమత తదితరులు పాల్గొన్నారు..

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

## జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య

## జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి



తొర్రూరు , జులై 4 వాయిస్ టుడే : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం గొల్ల కురుమలే కాకుండా సబ్బండ వర్గాల ప్రజలు కృషి చేయాలని, దొడ్డి కొమురయ్య ఉద్యమస్ఫూర్తితో గొల్ల కురుమ యువత తమ హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీ.ఎం.పీ.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం సీనియర్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న లు పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్మనబోయిన యాకయ్య, బొమ్మనబోయిన వెంకన్న లు సంయుక్తంగా మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ సాయుధ పోరాటానికి మరింత ఉద్యమాన్ని రగిలించిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఓ గొల్ల కురుమ యువ నాయకుడు దొడ్డి కొమరయ్య ముందు నడిచి అమరత్వం పొందడం మన గొల్ల కురుమల అందరికీ గర్వకారణమని, ఆయన బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఒక గొల్ల కురుమలకే కాకుండా దొడ్డి కొమరయ్య తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు ఆయన అమరత్వం బాసటగా నిలిచిందని, అణగారిన వర్గాల కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం భూమి బుక్కి పేద ప్రజల విముక్తి కోసం అమరుడయ్యాడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, నూకల హరీష్, జిఎంపిఎస్ తొర్రూరు మండల కార్యదర్శి మద్దెల రాజు, ఉపాధ్యక్షులు సర్వి నగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి పెద్దబోయిన కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమా నాయక్, బహుజన సామాజిక కార్యకర్త మాలోత్ సురేష్ బాబు, ఎస్సీ సామాజిక కార్యకర్త, జర్నలిస్టు వెల్తూరి పూర్ణచందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, జర్నలిస్టు పున్నం సారయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కొండ వెంకన్న, వృత్తి ప్రజా, కుల గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనానికి

## భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

జమ్మికుంట జూలై 4 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పర్ష రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సదానందం, రాజేశ్వరరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పాతకాల అనిల్, పోతుల శ్రీనివాస్, పైడిపల్లి అయోధ్య గౌడ్, చంచల శ్రీనివాస్, మహేష్, ప్రణయ్, ఎగిత అశోక్, మండ అశోక్ ఆడెపు కిరణ్, గడ్డం రమేష్, మిడిదొడ్డి శంకర్, నరసయ్య, సమ్మయ్య , లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్, సుధాకర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్

## తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 4 : జై బాపు జై భీం జై సంవిధన్ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిగా ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే వచ్చిన సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పిలుపు మేరకు బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు భారీ బహిరంగ సభ కు తరలి వెళ్లారు ఈ కార్యక్రమనికి బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్, పిట్టల రమేష్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ హుస్సేన్,నల్ల మోహన్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, ఎండీ రఫీ,జాగిరి వెంకటేష్, ధర్మయ్య మరియు బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుతదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది

# తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి: సిపిఎం నాయకులు గురజాల శ్రీధర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 4 : పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాల, హక్కుల పరిరక్షణ కోసం జూలై 9, నా జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. బోయిన్పల్లి మండల కేంద్రంలో పవర్లూమ్ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ కట్టు బానిసలుగా చేసే విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి. కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లు గ అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా, పని గంటల పెంపు, శ్రమ దోపిడీ, కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల్లో పనిచేస్తున్నటువంటి సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులందరూ జిల్లా కేంద్రానికి ఉదయం 10 గంటలకు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు మండల పవర్లూమ్అధ్యక్షులు దూస జనార్ధన్, సిఐటియు నాయకులు కుడుకల గిరిబాబు, శ్రీపతి దేవయ్య, దేవసాని శ్రీనివాస్, బిల్లా నర్సయ్య, వాసాల శ్రీనివాస్, మహేష్ ను శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




# దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

### విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్ళాలి

### సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నాం

### ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 4 : బోయిన్ పల్లి మండల కేంద్రం లో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా నిరంతరం సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నామని , మహనీయుల యొక్క చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం కోసం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ బహుమతులు ప్రధానం చేస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు మహనీయులైన స్వామి వివేకానంద ,నేతాజీ సుభాష్ చంద్రబోస్, డా, బి ఆర్ అంబేత్కర్,గాంధీజీ స్ఫూర్తితోని ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి ,సామాజిక సేవలో ప్రతి ఒక్కరు



భాగస్వామ్యం కావాలని తెలిపారు. యువజన సంఘాల అధ్యక్షులు అమిరి శెట్టి భూమి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల చైర్మన్ బిళ్ళ ఆనందం ,ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు , సభ్యులు తాళ్ళ పల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారికంగా రోశయ్య జయంతి వేడుకలు

### ::: మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్

తొర్రూరు, జులై 4 వాయిస్ టుడే : తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోశయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రోశయ్య జన్మదిన వేడుకలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఘనత కొనిజేటి రోశయ్య దక్కుతుందని అన్నారు. తమిళనాడు గవర్నర్గా కూడా ఆయన సేవలందించారని గుర్తుకు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ కట్టస్వామి, రాజయ్య, వార్డ్ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిపై అవగాహన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 4 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మాన్వాడలో క్షయ వ్యాధి పై అవగాహనను టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి డాక్టర్ వినూత్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ, ఎయిడ్స్ ,క్యాన్సర్, బీపీ, షుగర్ ,దీర్ఘకాళికా వ్యాధులు, మద్యపానం, పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గుంయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వున్నవారు. తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఎవరికైనా క్షయవ్యాధి ఉన్నట్టు తెలిస్తే నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్థులకు నెలకి 1000/- రూపాయలు పావష్టికహారం కోసం ఇవ్వనున్నట్టు తెలిపారు. అంటారు అనంతరం ప్రత్యేక అధికారి ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులను కోరారు. ఇళ్లలో నీరు నిలవకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో జయశీల డాక్టర్ . వినుత్న, ఎం ఎల్ హెచ్ పి, ఉమారాణి ,ఎం పి హెచ్ ఎస్, కళావతి, ఎం పి హెచ్ ఎస్, లక్ష్మమ్మ ఎం పి హెచ్ ఏ, వినోద, ఎం పి హెచ్ ఎ, రమేష్, ఎం పి హెచ్ ఏ ఎం శారద, ఏ ఎస్ హెచ్ ఏ, మహేంద్ర ఏ ఎస్ హెచ్ ఏ, మంజుల ఏ ఎస్ ఎస్ ఏ, రమేష్, గంగాధర్ ఎస్ టి ఎస్ ( టి బి సూపర్వైజర్,), మానువాడ గ్రామ కార్యదర్శి రాజశ్రీ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు

### ::: టిఆర్ఎస్ డి జిల్లా అధ్యక్షుడు నెరేళ్ళ జెపాల్

జమ్మికుంట జూలై 4 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ డి జిల్లా కమిటీ, మండల కమిటీలు గ్రామ కమిటీలు వేయనునట్లు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ జిల్లా అధ్యక్షుడు నెరేళ్ళ జెపాల్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెపాల్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కమిటీ లు ఎన్నికుంటున్నామని తెలిపారు. యువకులు, సీనియర్ నాయకులు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లో సభ్యత్వం తీసుకొని వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పునాది వేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ నుండి అభ్యర్థులకు బీఫామ్ అందిస్తామని హామీ ఇచ్చారు.



## దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 4: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని బోయిన్పల్లి మండలం విలాసాగర్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పోరాటం మరువలేనిదనీ అన్నారు. ఓల్లెం కొమురయ్య, పోలే మల్లయ్య,ఏనుగుల అనీల్ కుమార్,గంగాధర పరశురాం,,పోలే కనుకయ్య,తదితరులు ఉన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
శనివారం, జూలై 5, 2025



# నిర్వాసితుల పట్టా ప్యాకేజీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### ::: తాసిల్దార్ నారాయణరెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 4 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్) నిర్వాసితులు 2015 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పట్టాతో పాటు ప్యాకేజీ కోసం దరఖాస్తులను గ్రామంలో బోయినిపల్లి తహశీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నీలోజిపల్లిలో దరఖాస్తుల ను స్వీకరించారు..దరఖాస్తు సేకరణలొ బాగంగా తహశీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నీలోజిపల్లి లో 214 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.మిడ్ మానేర్ లో చాలా మందికి పట్టా ప్యాకేజీ రాలేదనే ఉద్దేశంతో ఈ దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులకు పట్ట ప్యాకేజీ ఇప్పించలనే ఉద్దేశంతో, అలాగే నిర్వాసితుల సమస్యలు తీర్చాలానే ఉద్దేశంతో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో మాట్లాడి,ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి, ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని,పట్టా వచ్చి ప్యాకేజీ రాకపోయినా, ప్యాకేజీ వచ్చి పట్టా రాకపోయినా, గెజిట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టా ప్యాకేజీ కోసం కొదురుపాక నీలెజ్ పల్లి వరద వెల్లి గ్రామపంచాయతీలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఆర్ ఐ మనోజ్ కుమార్, ఎంపీ ఓ శ్రీధర్,జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్,తదితరులు ఉన్నారు



# జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కలిసిన ఇద్దరు ఎస్ఐలు

వాయిస్ టుడే ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డి పేట ఎస్ఐ కే.రాహుల్ రెడ్డి, వీర్ణపల్లి ఎస్ఐ వేముల లక్షణ్ ఇటీవల నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిరిసిల్ల జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మి ప్రసాద్ వేములను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను కేసుల నమోదు విషయాలతో పాటు పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వీరిద్దరు ప్రోహిభిషనరి సమయంలో పలు అంశాలపై అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మి ప్రసాద్ వేముల శిక్షణ ఇచ్చి భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షలపై శిక్షణతో పాటు అవగాహన కల్పించారు.



# దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు నోటీసు - కార్మికుల హక్కుల కోసం ఉద్యమం

### వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు నోటీసు అందించిన కడారి రాములు

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా : ఈ నెల 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసును ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కార్మికుల తరఫున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను కేవలం 4 కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను పూనంగా తొలగించే దిశగా పని చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా రూపొందించిన ఈ చట్ట మార్పులు కార్మికుల కనీస వేతనాలు, పని గంటలు, సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. కార్మికుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం నేషనల్ పే స్కేల్ ప్రకారం ప్రతి కార్మికుడికి కనీసం రూ.26,000 వేతనం ఇవ్వాలని, రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ప్రతీ కార్మికుడికి %జూ×,ాఖీ% లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రూ.25 లక్షల ప్రమాద భీమా, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం నెల జీతంలో సగం మొత్తాన్ని పెన్షన్‌గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు మరాఠీ రాజయ్య, కార్యదర్శి పందుల మల్లేశం, పెంట చంద్రయ్య, పండుగ పోచమల్లు తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# పీర్ల ఊరేగింపులో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ప్రజలు



జమ్మికుంట జూలై 4 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో తప్పెట దరువులకు దూలా, అసోస్టూలా అంటూ అలాయి చుట్టు యువకులు చిందులు వేస్తూ ఎంతో ఉత్సాహంగా గ్రామాలలోను, పల్లెల లోను సాగే పీర్ల పండుగ ఉత్సవాలు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో కొనసాగింది. పీర్ల పండుగ వచ్చిందంటే పది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా, సంబరంగా హిందూ, ముస్లిం అనే మత భావం లేకుండా అందరు కలిసి సంబరాలు జరుపుకోవడం అనవాయితీ. అయితే మండలంలో తీవ్ర కరువు పరిస్థితుల మూలంగా గ్రామాలలోని ప్రజలు వలసలు వెళ్లారు. కాగా మొహరం పండుగకు తమ మొక్కుబడులు తీర్చుకోవడానికి చాలా మంది వలసల నుండి తమ గ్రామాలకు తిరిగి రావడంతో ఈపీర్ల పండుగ వేడుకలు ఎంతో సంబరంగా జరుపు కుంటున్నారు. పీర్ల పండుగ సందర్భంగా గ్రామాలలోని యువకులు వివిధ రకాలైన వేషాలను ధరించి గ్రామంలో తిరుగుతూ అందరిని సంతోషపరుస్తారు. అమావాస్య తర్వా త చంద్రోదయం కాగానే ఆ రోజు నుండే మసీదులో పీర్లను నిలబెడతారు. మొహర్రం వరకు ఈ ఉత్సవాలు గ్రామాలలో జరుగుతూనే ఉంటాయి. ఈప్రాంతంలోని ప్రజలకు పీర్ల పండుగ సందర్భంగా పీర్లకు మొక్కు బడులు చెల్లించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయనే భావంతో రకర కాలైన మొక్కుబడులను చెల్లిస్తుంటారూ. చాలా గ్రామాలలో పీర్ల పండుగనుముస్లింల కంటే హిందువులే ఎక్కువ గా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పీరీల నిర్వాహ కులు జలీల్ షేక్, అంకుస్, చాంద్ పాషా, బిస్తే రాజయ్య, అప్పాల శ్రీధర్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి: పట్టణ బి జె పి ఆధ్వర్యం లో భారీ ర్యాలీ

జమ్మికుంట జూలై 4 (వాయిస్ టుడే): వర్షాకాలం వచ్చిందంటే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామన్నపల్లె, కృష్ణ కాలనీలోని ప్రజలు అరచేతిలో తమ ప్రాణాలను పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ బతకాల్సిన దుస్థితి నెలకొంది అని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు విమర్శించారు, గత ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో మార్పు లేదు, నాయకులు మారిన ముంపు ప్రాంతాల్లో కంపు పోలేదని ఎద్దేవా చేశారు, గత నెల రోజుల క్రితం భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆద్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వరద ముంపు ప్రాంతాల్లో వరద ముంపు తగ్గించడానికి నిధులు కేటాయించి, కొత్తగా కాలువలు నిర్మించాలని వినతి పత్రం అందజేసిన ఏలాంటి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కమిషనర్ స్పందించకపోవడంతో ఈరోజు జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో గాంధీ చౌరస్తా నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి మున్సిపల్ ఆఫీస్ నీ ముట్టడించి, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రజల సమస్యలపై ప్రభుత్వ మరియు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గెలిచిన దగ్గరినుండి నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, వెయ్యి కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కౌశిక్ రెడ్డి గారు కనీసం తన ఎమ్మెల్యే నిధులు నుంచి కూడా ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు, మున్సిపల్ కమిషనర్ గారు రెండు ఆర్థిక సంవత్సరాల పన్ను వసూలు ముందుగానే ప్రజల ముక్కు పిండి వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వం నుండి ప్రశంస పత్రంతో పాటు పారితోషికంగా మూడు కోట్ల రూపాయలను మున్సిపాలిటీ కి ఇచ్చిందని, ఆ నిధులు వరద ముంపు




ప్రాంతాల్లో కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు, నాయకులు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రమా రెడ్డి , కోరే రవి, అప్పం మధు, బచ్చు శివ కుమార్, వేముల జగన్, మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్, కనుమల్ల లక్ష్మి, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, రామస్వామి, రాజేష్, రాకేష్ ఠాకూర్, కైలాసకొటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్, కొలకాని అరవింద్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, మేక సుధాకర్ రెడ్డి, పోలు వెంకటేష్, మంథని అశోక్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి, కొంద్ర సులోచన, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్‌ఫండ్‌తో బాధితులకు ఊరట: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

### వీణవంక మండలంలో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందించిన కౌశిక్



వీణవంక జులై 4 (వాయిస్ టుడే): నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు కొంతమేర ఊరట కలిగిస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ మండలం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో ఆయన శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. బేతిగల్, నర్సింగాపూర్, వీణవంక, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, మల్లన్న పల్లి, బొంతపల్లి, గంగారం, ఎలబాక, చల్లూరు, ఇప్పలపల్లి, మామిడాలపల్లి, మల్లారెడ్డిపల్లి, దేశాయిపేట, కిష్టంపేట, నరసింహులపల్లి, శ్రీరాముల పేట, హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల, 88 వేల 500 విలువ చేసే చెక్కులను ఆయన ఆయా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను వీలైనంత తొందరగా అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. 2014 కంటే ముందు సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఎవరికి తెలిసేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ బడ్జెట్ను పెంచారని గుర్తు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల వైద్య ఖర్చుల చెల్లింపులను మరింత సులభతరం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాదిమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి చేకూరిందని అన్నారు.

### తులం బంగారం ఏమైంది?

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పారని అది ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ను నిలిపివేయడంతో అన్నదాతలు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం కూడా అందరికీ రావడం లేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో.. బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ప్రజలంతా మళ్ళీ ముక్తకంఠంతో కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారని, కేసులతో, అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజి మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, మాజి ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, మాజి జడ్పీటీసీ వనమాల సాదవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, వీణవంక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# డీసీఎం వ్యాను ఢీకొని వ్యక్తి మృతి..బండపల్లిలో విషాదం

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం మధ్యాహ్నం నడుచుకుంటూ వెళుతున్న ఓ వ్యక్తిని డీసిఎం వ్యాను ఢీకొనడంతో పాదాచారుడు మృతి చెందిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గసిగంటి శంకర్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా వేములవాడలో ఉంటున్నాడు. అయితే ఈరోజు జరిగిన ప్రమాదంలో శంకర్ మృతి చెందడంతో మృతుడి స్వగ్రామం బండపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య నలుగురు కుమార్తెలు ఉన్నారని, మృతుని కుటుంబాన్ని యాక్సిడెంట్ చేసిన డీసీఎం వ్యాన్ యజమాని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.



# ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే మీటింగుకు తరలివెళ్లిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో జరిగే అధ్యక్షులు మల్లికార్జున కార్గే సమావేశానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏఐసిసి అధ్యక్షుని సమావేశానికి మండల కమిటీ జిల్లా కమిటీ సభ్యులు కూడా తరలి వెళ్లారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలను మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశానికి తరలి వెళ్ళిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మండే శ్రీనివాస్, సూడిద రాజేందర్, గంట బుచ్చగౌడ్, మల్లారెడ్డి, దేవేందర్, పడగల రవీందర్, రాజు, నాయక్, రామ్ సింగ్, కృష్ణారెడ్డి, కదిరే శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# సాయుధాగ్ని రగిల్చిన విప్లవాగ్ని దొడ్డి కొమురయ్య

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

## ఎస్వీకే లో ఘనంగా దొడ్డు కొమురయ్య 79 వ వర్ధంతి



సికింద్రాబాద్, జూలై 04 (వాయిస్ టుడే ప్రతినిధి): సాయిదాగ్ని రగిలించిన విప్లవాగ్ని దొడ్డి కొమురయ్య అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందని, దొడ్డి కొమరయ్య ఒక తెలంగాణ వేగుచుక్క, రేపటి వెలుగుల దివిటీ అని మాజీ యంఎల్ఏ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్వర్యంలో అమర వీరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లెవీ ధాన్యానికి వ్యతిరేకంగా, భూమి కోసం భుక్తి, ముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యంలో వీరోచితంగా పోరాడారనీ, ఆ పోరాటం 4 వేల మంది వీరులు ప్రాణాలు కోల్పోయిన 10 లక్షలు ఎకరాలు పేదలకు పంచిన సాయుధ విప్లవ మహత్తర పోరాటం అని అన్నారు. 60 గ్రామాలకు మకుటం లేని కరుడుగట్టిన భూస్వామి ని ఊరు నుండి గడీ నుంచి తరిమి కొట్టిన చరిత్ర దొడ్డి కొమరయ్య కుందని అన్నారు. ప్రపంచ చరిత్రలో ఒక వీరుడిగా పోరాట స్ఫూర్తినే ప్రపంచానికి చాటిన నిప్పుకణిక దొడ్డి కొమురయ్య అని వారి నిజ చరిత్ర వారసులు గా భావి తరాలకు అందించటానికి పల్లెలకు పోదాం - ప్రజలకు చెబుదాం చరిత్ర ను వక్రీకరించే కాషాయుల కడిగేద్దాం అని రంగన్న పిలుపు నిచ్చారు. ఎస్వికే కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ బడుగుల సాదించిన సాయుధ పోరాట విజయాలను అనాటి కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులపై కక్ష్యతో రజాకార్లను భూస్వాములను చేరదీసి రైతాంగ సాయుధ పోరాటానికి ద్రోహం చేశారని అన్నారు. ఆ పోరాటం చెరిపేస్తే చేరగనిదని, చరిత్ర ఎవ్వరూ వక్రీకరించినా తెలంగాణ ప్రజా కోర్టులో ద్రోహులుగా నిలబడుతారని, చరిత్ర ను చరిత్ర గానే చుడాలని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రజాకార్ సినిమాకు గద్దర్ అవార్డ్స్ ఇవ్వడం లోనే కాంగ్రెస్ తన కపటత్వం కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిజచరిత్ర ను సాంస్కృతిక యాత్రల ద్వారా ఆటపాటలతో ప్రచారం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పాల్గొన్న వ్యక్తులు, విద్యార్థులు దొడ్డి కొమురయ్య అమరత్వ స్ఫూర్తి తో భూ విముక్తి పోరాటం చెస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద జాక్ చైర్మన్ మురళీధర్ దేశ్పాండే ఎస్వికె నాయకులు బుచ్చిరెడ్డి, ఎన్ సోమయ్య, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐతగోని విజయ్, టిపిఎస్కే నాయకులు మహేష్ దుర్గే, యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ కవిత చేపట్టబోయే రైల్ రోకో ఆందోళనకు సంపూర్ణ మద్దతు

### రంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్ గౌడ్

### బి.సి ల హక్కుల సాధన కోసం ఉద్యమంలో భాగస్వాములమవుతాం

సికింద్రాబాద్, జూలై 04 (వాయిస్ టుడే ప్రతినిది): 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించడానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పట్టబోయే ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని రంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్సీ కవిత తో కలిసి గోడపత్రిక ఆవిష్కరించి, అనంతరం బీసీ భవన్ లో వాల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తరతరాలుగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రాధాన్యత దక్కని బీసీలకు రిజర్వేషన్ల పెంపు తోనే న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర జనాభా లో సగానికి పై గా ఉన్న బీసీలకు అండగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలె ఫ్రంట్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. జులై 17 న బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో చేపట్టబోయే రైల్ రోకో కార్యక్రమంలో భాగస్వాములమవుతామని, భవిష్యత్ లో ను ఎమ్మెల్సీ కవిత తో కలిసి బీసీ ల హక్కుల సాధన కోసం ఉద్యమంలో భాగస్వాములమై పోరాడుతామన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ అధికారులు





వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లోని మానేరు వాగు ఇసుక రీచ్ నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతి తీసుకుని పక్కదారిలో తరలిస్తున్న ఇసుకను మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (RI) శ్రవణ్ గౌడ్ పట్టుకున్నారు. వివరాల్లోకెళితే ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలో మానేరు వాగు నుంచి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇసుక తీసుకెళ్లేందుకు 39 ట్రాక్టర్లకు అనుమతి మంజూరైంది. ఈ అనుమతులను మండల తహశీల్దార్ డి. సుజాత ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ మురళీ కృష్ణ ఇచ్చారు. అయితే, అనుమతులలో పేర్కొన్న సమయానికి ముందే సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్దాపూర్‌తో పాటు మరో రెండు గ్రామాలకు ఇసుక తరలింపునకు ప్రయత్నించినట్టు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్ గౌడ్‌కు సమాచారం అందింది. దీంతో ఆయన తక్షణమే వెంకటాపూర్ ఇసుక రీచ్‌కు వెళ్లి సుమారు 30కి పైగా ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఆర్ఐ పై డ్రైవర్లు తిరగబడే ప్రయత్నం చేయగా, వెంటనే సమాచారం అందుకున్న బ్లూ కోర్ట్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమర్థంగా సద్దుమనిగించారు. పట్టుబడిన ట్రాక్టర్లలో 13 ట్రాక్టర్లను తహశీల్దార్ ఆదేశాల మేరకు కార్యాలయానికి తరలించామని, మిగతా ట్రాక్టర్లు పరారైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పరారైన ట్రాక్టర్ల కోసం గాలింపు జరుపుతుండగా, సంబంధిత డ్రైవర్ల పై కేసులు నమోదు చేసినట్లు కూడా తెలిపారు.



**కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన ఏఐసీసీ కిసాన్ సెల్ నేషనల్ కోఆర్డినేటర్ నంది శరత్.**



## నూతన బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ

కూకట్ పల్లిబీ జులై 4(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన తూము శైలేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును వారి నివాసంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ తూము శైలేష్ కుమార్ కలిసి వారికి కలి యుగ దైవం వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర లీగల్ సెల్ సద్గుణ రెడ్డి, యువమోర్చా నాయకులు కార్తీక్, ప్రణవ్ పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు, క్రీ. శే. వంగవీటి మోహన రంగ 78వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు



కూకట్ పల్లిబీ జులై 4(వాయిస్ టుడే) : కాంగ్రెస్ యోధుడు, దళితుల, గిరిజనుల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన ప్రజానాయకుడు క్రీ. శే. వంగవీటి మోహన రంగ 78వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లు అర్పించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు జి.వి.ఆర్, గాలి బాలాజీ, గంధం కరుణాకర్ నాయుడు, యువ నాయకుడు శివ చౌదరి, కాపు సంఘ ప్రెసిడెంట్ భరత్, రంగమోహన్, వెంకట నాగేశ్వరావు, పున్నారావు, రాజా, గంధం రాజు, కొల్లి సత్యనారాయణ, కిలారి బాబు, పి ఆర్ నాయుడు, నల్లినికాంత్, అట్లూరు దీపక్, పృథ్వి, గంధం సోదరులు, ఇతర పెద్దలు, రంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్‌చందర్‌రావుని సన్మానించిన ఉప్పల్ బిజెపి నాయకులు

సికింద్రాబాద్, జులై 04 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గా ఎన్. రామ్ చందర్ రావు ని శుక్రవారం ఉప్పల్ బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా పూల మాల తో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు, బొమ్మగౌని రఘుపతి గౌడ్,వేములకొండ సోమశేఖర్ గౌడ్. బిజెపి ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు వేములకొండ వెంకన్న గౌడ్, వంగాల మధుమోహన్ రెడ్డి, వెంకటయ్య, హబ్సిగుడ డివిజన్ బిజెపి నాయకులు అల్కాపురి సురేష్ ,కట్ట భాస్కర్ , బానోత్ రమేశ్ నాయక్, పూజారి సోమయ్య గౌడ్, ఏవి చారి, పెంటాజి, పూల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## క్రీ.శే. వంగవీటి మోహన రంగ 78వ జయంతి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు

### జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లిబీ జులై 4(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ క్రీ.ఎ.ఎ శే. వంగవీటి మోహన రంగ 78వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి , కమిటీ సభ్యులు మరియు రంగా అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, వివిధ పార్టీ నాయకులు మరియు వంగవీటి మోహన రంగా అభిమానులు పాల్గొన్నారు.



## చలో ఎల్ బి స్టేడియంకు తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు

కూకట్ పల్లిబీ జులై 4(వాయిస్ టుడే) : ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎల్ బి స్టేడియం లో జరిగే గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి (121) డివిజన్ నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గారు మరియు శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బస్సులకు జండా ఊపి ప్రారంభించారు. కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ తోపాటు డివిజన్ మహిళా అధ్యక్షులు కృష్ణవేణి, నాగార్జున, ఆర్. వాసు, మేఘనాథ్, బొట్టు రాజు, బచ్చలి రవి, కొండల్, మహేష్, నరేందర్, తదితరులు కార్యకర్తలు అభిమానులు సభకు తరలివెళ్లారు.



## కాంగ్రెస్ సభకు తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు

కూకట్ పల్లిబీ జులై 4(వాయిస్ టుడే) : నగరంలోని స్టేడియంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు టి పి సి సి ఆధ్వర్యంలో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన సభ కు తరలి వెళ్లిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, శ్రీనివాస్ కురుమ, ఎండీ మోసిన్, జోజమ్మ, గోకర్ల లక్ష్మి నారాయణ, మల్లేష్ యాదవ్, స్వరూప, కర్రేమ్మ,కవిత,షకీల్, జాకీర్, పాషా, టీంకు, సాయి, కాంగ్రెస్ పార్టి అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు



హైదరాబాద్: జూలై 04బీ( వాయిస్ టూ డే) : హైదరాబాద్ అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, బడుగుల విముక్తి కోసం పోరాడిన తొలి అమరుడు రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంలో ఉన్న కుట్ర-కుతంత్రాల నాయకత్వాన్ని పారద్రోలి, సమర్థవంతమైన నాయకత్వాన్ని తెచ్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనీ, ట్యాంక్ బండ్ పై తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని, పాఠ్యాంశాలలో దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కోశిక శ్రీనివాసరావు కురుమ, మాదారం కృష్ణ కురుమ, చిల్లంపల్లి సురేష్ కురుమ , కుటుంబ సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్ దొడ్డి శ్రీనాథ్ కురుమ, హై కోర్ట్ అద్వకేట్ జక్కుల వంశీకృష్ణ కురుమ, కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ, మాదారం మనోజ్ కురుమ, వరంగల్ నర్సంపేట నుండి అమ్మ కిరణ్ కుమార్ కురుమ, కురుమ టీవీ వ్యవస్థాపకులు దయ్యాల అశోక్ కుమార్ కురుమ, నల్గొండ నుంచి మల్లేష్ కురుమ మరియు జిహెచ్ఎంసి కురుమ సంఘం నాయకులు రాష్ట్ర కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.